sakshi.com

భారతీయ రైతుల్లో 48% మహిళలున్నా, 12% మందికే భూమి ఉంది.
18% వ్యవసాయ కుటుంబాలకు మహిళలే పెద్దలు.
వ్యవసాయ కూలీల్లో 33% మంది మహిళలు.

సాక్షి

సేద్య స్వేదంలోనూ ఆమె సగం!

- వ్యవసాయ యంత్ర పరికరాలపై మహిళా రైతులకు ఉచిత శిక్షణ
- రైతులు, సాంకేతిక విద్యార్థులతోపాటు గ్రామీణ ఆవిష్కర్తలకూ అవకాశం
- అనంతపురం జిల్లాలో కేంద్ర వ్యవసాయ శాఖ ప్రాంతీయ శిక్షణా సంస్థ సేవలు

నేడు మహిళా దినోత్సవ సందర్భంగా...

విత్తనం దగ్గరి నుంచి పంట కోత వరకు పొలంలో జరిగే ప్రతి పనిలోనూ మహిళా రైతుల చెమట చిందాల్సిందే. బురదలో రోజంతా నాట్లు వేసినా, కలుపు తీసినా, ప్రతి మొక్క పాదులో ఎరువులు వేసినా, ఒడుపుగా కోత కోసినా, నూర్పిడి చేసినా పంట సిరులను బస్తాలకు, గాదెలకు నింపే వరకు.. అంతేనా కోత అనంతర పనుల్లోనూ.. పంట దిగుబడుల నింనా గ్రామీణ మహిళా శ్రామికుల కాయకష్టం దాగి ఉంటుంది. మన దేశంలో ఉత్పత్తయ్యే ప్రతి అన్నం ముద్దలోనూ, ప్రతి పందులోనూ, పిసికే పాల చుక్కలోనూ అణువణువునా ఆమె అలుపెరగని శ్రమ నిక్షిప్తమయ్యే ఉంటుంది! ఇంత చేసినా ఆమెకు రైతుగా గుర్తింపే లేదు. అంతెందుకు.. చాకిరీని తగ్గించి, వ్యవసాయ పనిని సులభతరం చేసే పరికరాలు లేకపోలేదు. అయితే, ఆమె కోసమే తయారైన వ్యవసాయ పరికరాలలే కాదు.. అసలు అలాంటి అవసరం ఒకటి ఉందన్న స్పృహ కూడా అంతంత మాత్రంగానే ఉందంటే అతిశయోక్తి కాదు!!

పవర్ టిల్లర్‌ను నడపడంలో శిక్షణ పొందుతున్న మహిళా రైతు

బస్తాను పట్టి ఉంచే పరికరం, ఎరువు వేసే పరికరం, వేరుశనగ ఒలిచే పరికరం

పాదులు తీసే యంత్రం, బ్రష్ కట్టర్‌పై శిక్షణ పొందుతున్న మహిళా రైతులు

కొబ్బరి చెట్లెక్కుతున్న మహిళ

గుర్తింపే మెట్ట ఏసుబంటే.. రైతులకు ఉపయోగపడే యంత్రాలు, పరికరాల ఎంపిక, వినియోగం, యాజమాన్యంపై ప్రభుత్వ సంస్థ శిక్షణలోనే 7 రాష్ట్రాలకు గాను ఒకటి ఉంది. అనంతపురం జిల్లా గార్లదిన్నె(శ్రీకృష్ణ సగర)లోని 500 ఎకరాల్లో ఏర్పాటైన ఈ సంస్థ పేరు వ్యవసాయ యాంత్రీకరణ శిక్షణ - పరీక్షణ సంస్థ' (ఎస్.ఆర్.ఎఫ్.ఎం.టి.టి.ఐ.). కేంద్ర వ్యవసాయ శాఖకు అనుబంధంగా ఐది పనిచేస్తున్నది. ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు, వ్యక్తులు తయారు చేసే వ్యవసాయ యంత్రాలు, యంత్ర పరికరాలను పరీక్షించి, వాటి బాగోగులను నాణ్యతా ప్రమాణాల మేరకు ధృవీకరించే అధికారం ఉంది. ధృవీకరణ పొందిన వ్యవసాయ యంత్రాలు, పరికరాలకు మాత్రమే ప్రభుత్వ సబ్సిడీ వస్తుంది. ఎస్.ఆర్.ఎఫ్.ఎం.టి.టి.ఐ. డైరెక్టర్ డా. పి. వి. రావు 'సాక్షి'తో చెప్పిన సమాచారం ఐదీ..

యంత్ర పరికరాల్లో రైతుల కోసం 10 కోర్సులు.

వ్యవసాయ యంత్రాలు, యంత్ర పరికరాల వినియోగం, నిర్వహణపై మహిళా, పురుష రైతులకు ఉపయోగపడే 10 రకాల కోర్సులను ఎస్.ఆర్.ఎఫ్. ఎం.టి.టి.ఐ. సంస్థ నిర్వహిస్తున్నది. ఐదులో మహిళా రైతులకు వ్యవసాయ పరికరాలపై 3 రోజుల ప్రత్యేక కోర్సు ఉంది. దీనితోపాటు, పురుషులు లేదా మహిళా రైతులు ఎవరైనా శిక్షణ పొందడానికి అనువైన (వారం నుంచి 6 వారాల) కోర్సులు మరో 9 రకాలు ఉన్నాయి. ఐవి కాకుండా, ఐటిఏ, ఐటీమనేజ్, వ్యవసాయ పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కలిజ్ (మహిళ, పురుష) విద్యార్థులకు శిక్షణా కోర్సులు ఉన్నాయి.

మహిళా రైతులకు 3 రోజుల శిక్షణ

వ్యవసాయ యంత్రాలు, పరికరాలను భయం లేకుండా, జాగ్రత్తగా వినియోగించడం, వాటి నిర్వహణలో మెళకువలను మహిళా రైతులకు నేర్పించేందుకు గార్లదిన్నెలోని ఎస్.ఆర్.ఎఫ్.ఎం.టి.టి.ఐ. 3 రోజుల ప్రత్యేక ఉచిత శిక్షణా కోర్సును నిర్వహిస్తోంది. ఈ సంస్థ ఆవరణలోనే ఉన్న హాస్టల్‌లోనే ఉండి శిక్షణ పొందవచ్చు. కనీసం 8వ తరగతి చదివి, 18 ఏళ్ల నిండిన మహిళా రైతులకు ఉద్దేశించిన శిక్షణా కార్యక్రమం ఐదొక్కటే.

మహిళా రైతులకు ఏయే అంశాలపై శిక్షణ ఇస్తారు?

నిలబడి నుబవుగా కలుపు తీసే యంత్రపరికరాలు, చరనాట్లు వేసే యంత్రం, స్ప్రేయర్లు, వేదుకగా విత్తనాలు ఒలిచే యంత్రం, విత్తనాన్ని శుద్ధిచేసే జల్లెడను వినియోగించడం, బస్తాలో ధాన్యం నింపేందుకు పట్టి ఉంచే పరికరం, మొక్కజొన్న/పొద్దుతిరుగుడు నూర్చిడి యంత్రాలు, కొబ్బరి చెట్ల పైకి సులభంగా ఎక్కడానికి వీలయ్యే పరికరం, టింకాయ పీచు ఒలిచే యంత్రం, ఎరువులు చల్లే పరికరం, కాయలు సులువుగా కోసే పరికరం, తొండరాయితను కోసే పరికరం, ఉద్యాన తోటల్లో ఉపయోగించే పరికరాలు.. వంటి వాటిపై మహిళా రైతులకు తెలుగులోనే అనుభవజ్ఞులైన మహిళా ఐస్పర్టులు శిక్షణ ఇస్తారు.

గ్రామీణ ఆవిష్కర్తలూ అవకాశం..

మహిళా, పురుష రైతులతోపాటు వ్యవసాయ యంత్రాలు కలిగి ఉన్న వారు.. ఎటువంటి సాంకేతిక విద్య లేకపోయినా (కనీసం 8వ తరగతి చదివి) తమకున్న సొంత జ్ఞానంతో వినూత్న వ్యవసాయ యంత్రపరికరాలను ఆవిష్కరిస్తున్న గ్రామీణులు సైతం ఈ కోర్సులో శిక్షణ పొందవచ్చు.

రైతులకు మరో 9 కోర్సులు.

18 ఏళ్ల నిండి కనీసం 8వ తరగతి చదివిన మహిళా లేదా పురుష రైతులు ఎవరైనా శిక్షణ పొందడానికి వీలున్న 9 కోర్సులు కూడా గార్లదిన్నెలోనే ఎస్.ఆర్.ఎఫ్.ఎం.టి.టి.ఐ.లో ఉన్నాయి. అవి..

- వ్యవసాయంలో శక్తి వినియోగం - 4 వారాలు
- వివిధ వ్యవసాయ యంత్రాల ఎంపిక, వినియోగించే విధానం, జాగ్రత్త చర్యలు, వాటి యాజమాన్యంపై శిక్షణ - 8 వారాలు
- పవర్ టిల్లర్‌ను నడపటం, వాటి నిర్వహణపై శిక్షణ - ఒక వారం
- నూత్న శిక్షణా పరికరాల వినియోగం, యాజమాన్యంపై శిక్షణ - ఒక వారం
- రీతి పంపుల ఎంపిక, వాటి వినియోగం, యాజమాన్యంపై శిక్షణ - 2 వారాలు
- మెట్ట రీతి వ్యవసాయ యంత్రాల ఎంపిక, వాటి నిర్వహణ, యాజమాన్యంపై శిక్షణ - 2 వారాలు
- చమ్మదాన్యాలు, నూనెగింజ పంటల ఉత్పత్తిలో వినియోగించే యంత్రాలపై శిక్షణ - ఒక వారం
- వరి సాగులో ఉపయోగించే వివిధ రకాల యంత్రాలపై శిక్షణ - ఒక వారం

ఉపకార వేతనం, హాస్టల్..

హాస్టల్‌లో ఉండి శిక్షణ పొందే మహిళా/పురుష రైతులకు రోజుకు ప్రతి ఒక్కరికీ రూ.175 ఉపకార వేతనం, ప్రయాణ ఖర్చులు రెట్టింపైనా సర్దిపోటిని ఇస్తారు.

రైతులు దరఖాస్తు చేసే విధానం :

దరఖాస్తు ఫారాలను సంస్థ వెబ్‌సైట్‌లో నుంచి డౌన్‌లోడ్ చేసుకొని, పూర్తిచేసి ఈ కింద పేర్కొన్న చిరునామాకు పోస్టు ద్వారా పంపవచ్చు. పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలు తనే స్వయంగా విత్తనాను ఒక వరిని సంస్థ చిరునామాకు పంపాలి. ఏదారి పొడవునా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ముఖ్యంగా దరఖాస్తు చేసుకున్న వారు ఎప్పి తేదీల్లో శిక్షణకు రావాల్సింది సంస్థ తెలియపరుస్తుంది.

ఇతర వివరాలకు..

డైరెక్టర్, దక్షిణ క్షేత్ర వ్యవసాయ యంత్రాల శిక్షణ - పరీక్షణ సంస్థ
బాక్టర్ నగర్, గార్లదిన్నె మండలం, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్
ఫోన్ : 08551-286441
E-mail: fmti-sr@nic.in ::: website: www.dacnet.nic.in/srfmtti

- వైన్నె ఆదినారాయణి, సాక్షి గార్లదిన్నె, అనంతపురం జిల్లా

మహిళలకు అనుకూలమైన పరికరాలను రూపొందించాలి..!

వ్యవసాయంలో స్త్రీ, పురుషుల మధ్య సృష్టమైన శ్రమ విభజన జరిగిందని ఇప్పటికే అందరూ గర్తించారు. మహిళలు పంటల సాగు మనుల్లోనూ పంట కోసిన తర్వాతా ఆనిక అత్యంత శ్రమ భారం గల పనులు చేస్తున్నారు. మహిళలకు అనుకూలంగా వుండి, వారి శ్రమను తగ్గించి, సమయాన్ని ఆదా చేసే వ్యవసాయోపకరణాలు ఎంటే పరికరాలను రూపొందించి ప్రోత్సహించాలి. ఈ పరికరాలను ఉపయోగించటంలో మహిళా రైతులకు నైపుణ్యాన్ని పెంటే శిక్షణ ఇవ్వటంపై దృష్టిని కేంద్రీకరించాలి. మహిళలకు అనుకూలంగా ఉండే యంత్ర పరికరాలను సమకూర్చే కేంద్రాలను నడపడానికి మహిళా గ్రామికులకు ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలి. మహిళా రైతుల గర్తింపు, సాధికారిత, యాంత్రీకృత వ్యవసాయ కల్పించడం వంటి సమస్యల సాధన ప్రక్రియలో ఈ చర్యలు ఎంతో కీలకమైనవి.

- గ్రామ్య సెకోర్స్ సెంటర్ ఫర్ ఫెమినిస్ట్ ఎకానామిక్స్, సీపీఎం
www.makaam.in; mahilakisan.makaam@gmail.com